శైలబాల

శిథిలమై ఒరిగిపోయిన మండపాలు; ముక్కలై భూతప
నమైన అంతఃపురాలు; కూలి వ్రీలిపోయిన గోపురాలు;
ాడవడిగి ప్రోగులుపడ్డ దేవాలయాలు; తలక్రిందులైన శిఖ
ాలు; రాలిన విగ్రహాలు; ఒకనాడాంధ్రప్రపంచానికి శిరో
మణియై శత్రురాజ్యాలకు నిర్భేద్యమై సమస్త దక్షిణాపథాన్ని
ఏకచ్ఛత్రంగా ఏలిన విద్యానగరమహాపురము నేడు నామ
మాత్రమై, పెద్ద వస్తు ప్రదర్శనశాలయై యాత్రికులను నిశ్చేష్టు
లనుచేసి, కళ్ళ నీరు నింపుతున్నది.

తన ఆనందాన్ని చీకుసల్పుతూన్న ఆ శిథిలత్వంలో
ఏదారిని నడుస్తున్నాడో తెలియక, తిరిగినదారినే తిరుగుతూ,
ఏదిచూస్తున్నాడో తెలియక చూచినదాన్నే చూస్తూ, కళ్ళ
కాంతులు శిలాత్వము పొందగా తుంగభద్రానదీతీరాన, పెద్ద
ముళ్ళపొదపక్కనే నాగచంద్రుడు చదికిలబడ్డాడు.

నాగచంద్రుడు చిత్రకారుడు. రసానంద తన్మయుడు.
మహా శిల్పగానంలో ఆ భయంకరాపస్మృతి అతని జీవితాశ
యాలను భగ్నంచేసింది.

ఇంతలో వెనుక ఎవరో అతన్ని తీవ్రదృష్టులతో పరికిస్తు
న్నట్టుంది. చైతన్యరహితుడై ఉన్న నాగచంద్రునికి ఆ చూపుల
తీవ్రత చురుక్కుమనితగిలి మత్తువిరిగే మందిచ్చినట్లయింది.
అతడు లేచాడు. వెనక్కి పరికించి చూచాడు. పెద్దపొద;
మరేమిన్నీ కనబడదు. ఆ అదృశ్యవ్యక్తిచూపులు చల్లనై

తోచినవి. నాగచంద్రుడు ఇదేమని పొదచుట్టూ చూచి యేదిన్నీ కానక, పొగమంచు కమ్ముడున్న హృదయపథం మరిన్నీ చీకట్లు అలుముకోగా, వెఱ్ఱివానివిస్మయం పొందుతూ మళ్ళీ నదిఒడ్డున కూర్చున్నాడు. ఈసారి అతనికి నిట్టూర్పు వినబడింది. నాగచంద్రుడు లేచి, సగము నిద్రమత్తు తెలుస్తున్న వానిలా తూలుతూ, పొదదగ్గిరే నిల్చుని, పొదలోనికి పార చూచినాడు. అస్పష్టంగా మెడబోపహారాల చప్పుడు. నాగచంద్రుడు తూలి ముళ్ళడొంకలో పడబోయినాడు. స్పష్టంగా మళ్ళీ నిట్టూర్పు అది ఘంటారావమై అతనిమెదడులో మోగింది. నాగచంద్రునికి పూర్తిగా మెలుకువ వచ్చింది. పక్కనేఉన్నసంచిలోనుంచి చేతిగొడ్డలితీసి పొద నరకడం ప్రారంభించాడు.

బ్రెంక, రక్కెస, నాభిలత అడవిమల్లె, పురుగుడు, పాలకర్ర, చిట్టిరేగూ విసవిసా వీరభద్రుడై నాగచంద్రుడు అర జాములో నరికిపారవేసినాడు. సగము నరికిన ఆ పొదమధ్య నృత్యముచేయబోయే శిలాబాలిక! పరువము పండించుకొన్న కోటి కోటి సంవత్సరాల యీడు కలిగిన దక్కను పీఠభూమి నల్ల రాయిలో, స్నిగ్ధాతిస్నిగ్ధమైన చెక్కడం. స్త్రీప్రపంచాన అందం ఏరితెచ్చి, చేర్చి ముద్దపోసి ఆ బాలికామూర్తిని శిల్పించినారు. కోలమోము, లోతెరుగని నాసికామూలము సమప్రమాణతనమైనరేఖ. రేక మందారమొగ్గవంపులో తిరిగి ఓష్ఠాంచలముపైన వడి తిరిగిపోయింది. చిరునగవున వికసించబోయే ఆమె పెదవులు కొద్దిగా విడివడి స్వప్నాలై, ఈవలావల కాశీరత్నపుపూల చెక్కిలిగుంటలను అలంకరించుకొన్నవి.

రముదిగున నిమ్నమై, చిరురసాల ఫలమైన ఆమెచిబుక ాధుర్యము గ్రీవశంఖాన ధారై చేసుకొన్నది.

ఆమె చతుర్భాగాభిరామ. ఆమెపరమవశన రతి. సన గారు దుకూలమో ఏమో కటిప్రదేశాన వ్రేలాడే ాలు మెలపులలో కలిసిపోయి విద్యున్మాల అయినది. మ ులునూ, చిరుగంటలునూ అలంకరించిన ఆమెపాద ులత్తై భూమిమీద వాలబోతున్నట్లున్నది. ఆమె ఎడమపా ప్రముని వేళ్లపైన ఎగరబోయ్యే పక్షిలా నృత్యగతిలో ఆకాశ థభంగిమ ఉన్నది. ఆటాడే తామబాము దక్షిణహస్తము, రచంద్రికా ముద్ర; సవ్యహస్తము లోలముహంసముద్రిక; ధ ంకణాలతో, గాజులతో, భుజభూషణాలతో, చెదిరిపోయే ణీబంధముతో, పొంకాలయి ప్రేమవాహినీమూలాలై, కదం పుష్పాలై కలలసధులైన వక్షాలపైన ఊగికే అనేక హారా తో నృత్యావేశ దివ్యసుందరియైన కాలాన ఒకక్షణికంలో ిల్పి ఒకడు శాంబరీవిద్యచేత శిలగా మార్చినట్లు ఆమె ప్రత్యక్ష మైంది.

2

నాగచంద్రుడు అలాగే నిలుచుండిపోయినాడు. ఆతని ఊహాపథాలు దాటిపోయిన శిల్పసౌందర్యం తొందరతొంద రగా ఆ విగ్రహంచుట్టూ ఉన్న డొంకలు నరికిపారవేసి, ఆ ప్రదేశంఅంతా శుభ్రంచేసి, తుంగభద్రలోనుంచి తన సంచిలో కలశంతో నీళ్లు తెచ్చి ఒత్తుగా చల్లినాడు. వివిధపుష్పాలు సేకరించి, దండలుగుచ్చి ఆమెమెడలోను వేణీభరంపైన

అలంకరించాడు. పూవులతో ఆమెపాదాలు పూజచేసినాడు. తనివితీరని చూపులతో ఆమెను చూస్తూ మోకరిల్లాడు. అప్రయత్నంగా అతని ఫాలం చివురుజొంపాలలాలిత్యం చూపిస్తూ కఠినమైఉన్న ఆమెపాదంపైని చేరింది. లోతెరుగని ఉత్కంఠ నాగచంద్రుని వణికించింది.

ఏమిది! అతనిశిరస్సున నాతిదూరానఉన్న ఆమె కుడిపాదము నెమ్మదిగా దిగుతూ అతనిమూర్ధానికి కొంచెం తగిలింది. నాగచంద్రుడు ఉలిక్కిపడిలేచి ఆమెమోముపైన తీక్షణదృష్టులు పరిపినాడు అతనికుడిచేయి ఆమెఎడమమీగాలి పైన నఖంపచస్పర్శనందింది. ఇంతలో ఆ బాలిక చిరుపులుగు ఎలుగుల నవ్వి ఒడలు కొంచం కదలించింది. బిగిసిపోయేహృదయంతో నాగచంద్రుడు లేచి నిలుచున్నాడు.

చైతన్యోదయ మవుతూ ఉన్న అస్నిగ్ధ శిలోపల శరీరాన నులివెచ్చ రక్తము జలజల పొంగెత్తి సమవిషమతలాల క్రొమ్మెరుగులు పులకించి సమస్త నాడుల స్పందించి మెత్తనిదారులై, కొంజివురై నవనీతమైపోయింది. చూస్తూ ఉండగానే ఆ శరీరము ఉదయసంధ్యాకాశములా క్షణక్షణం వన్నెలు మారుస్తూ, కపిశమై, పిశంగమై, శ్వేతమై, పాటలమై, పీతమై పుటములో బంగారమైపోయినది. కర్కశమైనఆమెకబరీభరము నల్లపట్టుకుచ్చుల వేణీభరమైనది. నగలు బంగారులై తళుకులాడినవి.

"తణికిటతోం" అని ఆబాలిక నాట్యమాడ ప్రారంభించింది. కాళ్ళచిరుగంటలు చతురశ్రగతి త్రిపుటతాళము వేసినవి. రాను రాను స్ఫుటమైన కంఠంతో—

లలిత లవఙ్గలతా పరిశీలన కోమల, మలయసమీరే
మధుకరనికర కరమ్బిత కోకిల కూజిత కుంజకుటీరే
విహరతి హరిరిహ సరసవసంతే
నృత్యతి యువతిజనేన సమంసఖి!
విరహిజనస్య దురంతే—

అని పాడుతూ ఆ బాలిక అభినయిస్తున్నది. నాగచంద్రునిముఖము వాసిపోయిన దిరిసెనచెట్టులా ప్రఫుల్లమయింది. పొంకాలను పొలుపుమీరిన ఆమెహస్తాల విన్యాసవేగము అడవి నిమ్మపూవుల పరిమళమయింది. చిరుచెమ్మటలు నఖాగ్రాలలో తుడుచుకుంటూ నాట్యమాడి, మధురమైన ఊర్పులు విడుస్తూ ఆ బాలిక వచ్చి, నాగచంద్రుని భుజాలపైన చేతులుంచింది. అతనిదేహానగగుర్పాటులు మలయసమీరము దివ్యాన ప్రవహించినప్పటి చెరువులో నీటికెరటాలలా పరువులిడినవి. విడివడి ఆమె పెదవులు పరిమళములో అతని కపోలాలపైన అలమిపోయినవి. దివ్యయౌవనం విరిసిపోతూ పరమసౌందర్యం విరజల్లుతూ ఆ బాలిక చటుక్కున తననూ ఆవరించినప్పుడు నాగచంద్రుని చేతులు అప్రయత్నంగా ఆమెను కౌగిలించుకోబోయి మరల వాలినవి.

“ఏమయ్యా! తుంగభద్రాతీరాన కూర్చుందాము రా” అని ఆమె అతని కుడిచేయి పట్టుకొని నదిగట్టుదగ్గరికి అతనికి దారి చూపుతూ అక్కడే వున్న ఓ నల్లరాళ్ళగుట్టమీద అధివసింప జేసింది. అతనిపక్కనే ఆమె ఆసీనఅయింది.

“నీ హృదయంలో నే నెవర్నో?” అన్న ప్రశ్న మొలకెత్తింది! ఈ రాళ్ళన్నీ ఒకరకం చుట్టాలు నాకు. ఈ సంధ్యా

శబలరాగంలో అవ్యక్తంగా కనబడే అమూంతంగగిరిపక్క ఒక్క చిన్నశిల నా పూర్వరూపం. ఈ కథ విను!

"ఆనాడు ఎందుకో సార్వభౌముడు విచారమేఘంలో పొదువబడ్డ మలయగిరిశృంగం అయ్యాడు. అప్పాజీపలుకులు ఆ ధీరునిహృదయానికి ఉపశమనం కూర్చలేదు. పెద్దన్నగారి పద్యాలు మేఘంలో ఉరుములయ్యాయి. పేరుపొందిన అందకత్తెల్ని వెలవెలపోవచేసే మావాళ్ళు భరతపయోరాశి మథించగా పుట్టిన అప్సరసలు, రాజులో రసజ్ఞతాచంద్రికలను ఉదయింపచెయ్యలేకపోయినారు.

"ఒకనృత్యాంగన చెంగల్వరాయ సేనానాయకుల వలపుకత్తె, శ్రీకృష్ణరాయ సార్వభౌములవారి ఆదరణపొంది శ్రీవారి ఆగ్రహానికి గురియైన తనస్వామికి ఉపకారం చేయ చూస్తూఉన్నది. ఆమె తనకుమార్తెను పిలిపించి గజ్జెకట్టించింది. ఆబాలిక తిలోత్తమకు అందం వంకలు దిద్దగలదు. ఆటలో ఊర్వసికి అపరావతారం. అంతవరకూ, ఆమె కన్నెచెర వీడలేదు. ఆ బాలికను సార్వభౌమునికి సమర్పించడానికి తల్లి చెంగల్వరాయునితో మంతనంసలిపి అదను చూస్తున్నది. ఇంతకన్న వేరేసమయంరాదని ఊహించి ఆ నట్టువరాలు తనకుమార్తెను సభలోకి ఉత్సవములతో కొనివచ్చింది.

ఆ మేళానికి గురువు అమ్మనాచార్యులవారు. చక్రవర్తికి జోహారుచేసి, 'మహాప్రభూ! దివ్యనృత్యేశ్వరు పాదాలకడ పూజచేస్తూ విద్య నభ్యసించిన ఓ అప్సరాంగన దేవరరాజ్యంలో ఉద్భవించింది. ఆ బాలిక భరతంలో పదహారు సంప్రదాయాలూ నేర్చుకొన్నది. ఆమెవిద్య అపర దేవేంద్రులైన

సార్వభౌములు దివ్యచిత్తాన అవధరింతురుగాక! రాజరాజేశ్వరుల హాసాంచనుషను లా కన్నెపైన ప్రసరించి ఆమెను పవిత్రను చేయునుగాక!' అని నివేదించుకొన్నాడు. మహారాజులుంగారు అంగీకారసూచకంగా తలపంకించారు.

"అగచిటికలో క్రొక్కారు మెరుగుతీగలా ఆ బాలిక చక్రవర్తిఎదుట నాట్యాన సాగిలపడి, ప్రభువు "లే" అనేవరకూ భూమిపైన వాలిన చంద్రకళలా, పచ్చికలో ప్రసరించే కేతకి పన్నగిలా ఆ సభాచంద్రశిలాతలముపైన అట్లే పడిఉన్నది. మహారాజు కనుసన్న అయినది ఒక్కుమ్మడిగా తోలుతిత్తి మృతులతో ఒక విపంచి, ఒక కిన్నెర, ఒక సైరంధ్రి పక్క వాద్యాలయినవి. దశావతార కథనము ఎత్తుకొని హంగు చేసే గణికలు తాళాలు వాయిస్తున్నారు. మృదంగం పూర్ణలయావతారమైనది. రసము తొలుకాడే ఒక్క విహంగనృత్తగతిలో ఆ బాలిక సుడిగాలిలా లేచి:—

'ప్రళయ పయోధిజలే ధృతవానసి వేదం
విహిత వహిత్ర చరిత్ర మఖేదం ధృతవానసి వేదం.
కేశవ, ధృతమీనశరీర, జయ జగదీశ హరే!
క్షితి రతి విపులతరే తవ తిష్ఠతి పృష్ఠే
ధరణి ధరణి కిణ చక్రగరిష్ఠే తవ తిష్ఠతి పృష్ఠే
కేశవ, ధృత కచ్ఛపరూప, జయజగదీశ, హరే!...

అని పాడుతూ అభినయించి సభను సమ్మోహనం చేసింది."

3

నాగచంద్రుడా బాలికమాటలు వింటూ, సంభ్రమా
శ్చర్యాలకు లోనౌతూ, తుంగభద్రనీళ్లు చీకట్లుతాలుస్తూ ఉం
డడం కనుగొంటూ, ప్రణయపూజాసేవకుడౌతూ, ఆ బాలిక
అందాలమోహము పరికించి చూస్తూ, దగ్గిరగా అధివసించిన ఆమె
యౌవనానందానికే సమ్మోహితుడౌతూ, నిలువునా పుల
కిస్తున్నాడు.

"ఈ ప్రదేశం నన్ను దివ్యానందంలో పరవశుణ్ణి చేస్తు
న్నది!"

"సార్వభౌములకాలంలో ఇక్కడే ఒక్క శిల్పమందిరం
ఉండేది."

నాగచంద్రుడామెవంక చకితుడై చూస్తూ, "ఈ తుం
గభద్రానదీ సౌందర్యము ఎలాంటి దివ్యస్మృతులు మొలకలెత్తి
స్తున్నది!" అన్నాడు.

"నీ హృదయ సౌందర్యమున్ను అలాంటిదే."

"సుందరతరమైన నీ రూపజ్యోతి నన్ను పాదాక్రాం
తుణ్ణి చేసుకుంటూంది!"

"అయితే నాకు హృదయం లేదంటారా, ప్రభూ?"

"ప్రభూ! ప్రభూ!" అనుకుంటూ నాగచంద్రుడు విస్మ
యంపడ్డాడు.

"నీహృదయం నా ఊహ కందరానిది"

"పణ్యస్త్రీకి హృదయము ఉంటుందా స్వామీ?"

"సర్వప్రపంచానికీ సౌరభాలు చూరలిచ్చిన పణ్యస్త్రీల హృదయాలు వందనీయాలు."

"హేళినా ప్రిభూ?"

"హేళనా? నీ ఆవిర్భావం ఇంతవరకు నన్ను అచేతనుణ్ణి చేసింది. ఏ అందాన్ని నేను ఊహచేసుకోలేకుండా ఉన్నానో, ఏ అందం నాకు ఇంతవరకూ ప్రత్యక్షంకాలేదో, ఏఅందం ఉంటుందని భావించి భావించి, దేహం పరవశంకాగా, హృదయం ద్రవించిపోగా, నా ఆత్మ స్వార్పణంకోసం ఎదురుచూస్తున్నదో, ఆ అందం ఈనాటికి నీలో చూసిన నాకు హేళనా ప్రణయదేవీ?"

ఆ బాలిక ఆతనిఒడిలోకి వాలిపోయింది.

నాగచంద్రుడు ఆవేశంతో, పూజ్యభావంతో ఆమెను బిగియార కవుగిలించుకొన్నాడు. ఆ ముహూర్తము అతిపవిత్రమైనది. ఆ సంశ్లేషములో వారిప్రేమ మరీ గాఢమై మధురాతి మధురమైనది.

"దేవీ! దేవీ!"—గద్గదమైన అతనికొంతుక అతిప్రేమ పూర్ణమైనది. ఆమెకంఠంనుంచి అదృష్టమైన విచారస్వనము వినిపించి అతని శ్రవణాలకు భూకంపనిస్వనమైంది!

"ఏమిా! ఏమిటిది! కళ్ళనీళ్లు నింపుతున్నావే! నీబంగారు దేహలత వణుకుతూఉన్నదేమిటి? ఈ విచారమెందుకు పవిత్ర మూర్తీ!"

"నీపూజ నన్ను మూలానికి కదులుస్తున్నది. రూపం అన్నుకొనిబ్రతికే మేము ప్రేమమాధుర్యమురుచిమైనాఎరగం నన్ను పూజాపీఠ మెక్కించి పరవశురాల్ని చేస్తున్నావు!"

"విద్యా నాలో వ్యక్తమౌతూవున్న ఇంతనాటినుంచీ ఒక అద్భుత మూర్తినీ, ఆమూర్తిని ఆవరించిఉండే ఓ విచిత్ర హృదయాన్నీ, ఆసర్వాన్ని ఆవరించి పూర్ణించుకొనిఉన్న దివ్యాత్మను ఉత్కృష్టాశయంచేసుకొని నేను ఆ దేవికోసం లోకాలు గాలిస్తూ, నా హృదయం దేవాలయం చేసుకొని పూజాద్రవ్యాలతో అంతులేనియాత్ర చేస్తున్నాను"

"ఆ ఆశయం మృగతృష్ణామాత్రమేకదా ప్రభూ!"

"నిజమనుకొనే ఈ ప్రపంచానికన్న మృగతృష్ణ ఎక్కువ నిజం కాదా దేవీ!" అంటూ నాగచంద్రుడా విచిత్రబాలికను మరీగాఢంగా కవుగిలించుకొన్నాడు. ఆ అమృతమూర్తిని అల ముకొన్న పరీమళాలతో వివశుడయ్యాడు.

చక్రవర్తి పరమేశ్వరపదజనితమైనట్టిన్నీ, నందికేశ్వర సముపదిష్టమైనట్టిన్నీ, భరతమహర్షిప్రచారితమైనట్టిన్నీ ఏవిద్య ఉన్నదో, ఆ మహాకళ నాడు ఆ బాలికలో మూర్తీభవించి, వికసించడం కనుగొన్నాడు.

నాగచంద్రుడు విప్పారిన నయనాలతో ఆమెను తిల కిస్తూ, "దేవీ! ఆ బాలికవు నువ్వుకావుగదా" అని అడిగినాడు.

"ప్రభూ! నేను కానని చెప్పనా, అవుదునని చెప్పనా?"

ఈషదవనతమైన ఆమెమోమును నాగచంద్రుడు చుబుకముపట్టి లేవనెత్తుచూ "దేవీ! నీ పెదవుల్లో మందహాస లేశమన్నా నర్తింపకుండా నన్నీ విచిత్రస్వప్నంలో తేలుస్తు న్నావా?" అన్నాడు.

"ప్రభూ! నా సర్వస్వము నీకు పూర్ణార్పణంచేస్తున్నా. ఈదివ్యక్షణాలు స్వప్నమోనిజమోనాకే తెలియకుండాఉన్నవి."

"ఈ దివ్యస్వప్నమే ఎప్పుడూ నిలిచిఉండరాదా!"

"అవును ప్రభూ!"

అని నిశ్వసిస్తూ ఆబాలిక—"ఆనృత్యము సార్వభౌము నికి ఆనందం నివేద నిచ్చింది. ఆరాత్రి—" అన్నది.

"ఆరాత్రి?"

"సార్వభౌముని అంతఃపురానికి ఆ బాలికను పంపడ మయింది' నాగచంద్రుడు కూలిపోయినాడు. అతనిచేతులు వాడిపోయిన తామరతూళ్ళయి వాలిపోయినవి. ఆతడు నిట్టూ ర్పువిడుస్తూ ఆ నల్లరాతిమీద తల వాల్చాడు. "ఇక వినలేను దేవీ!"

"ప్రభూ, నేను వణ్యస్త్రీని."

"నిన్నారాత్రి పంపినపాతకులు భ్రష్టులు, పిశాచాలు!"

"ప్రభూ! అతిహీనకులంలోజన్మించిన మా పాపహృద యాలు పవిత్రం కాగలవా? సార్వభౌముని క్రీగంటిచూపు మమ్మల్ని అప్సరసల్ని చేయదా!"

"మీవి దివ్యజన్మలే దేవీ! మిమ్మల్ని అనుభవించే ఆ నీచాతినీచులు—"

"ప్రభూ, విను— సర్వాలంకారాలతో వాసకసజ్జికనై, మహారాణి నైనట్లు ఉప్పొంగిపోతూ, చక్రవర్తిరాకకై ఎదురు చూస్తుంటిని. ముహూర్తాలు గడచినవి. కోటలో ఘంటారా వాలు మోగుతున్నవి. అర్ధరాత్ర తూర్యారావాలు తృతీయ యామపు ఢంకానినాదాలూ వినబడుతూనే ఉన్నవి. అంతః పురాలన్నీ నిశ్శబ్దంలో జోగిఉన్నవి. ఆ చిన్నమాంబారసికుడు రాలేదు. నా హృదయంలో దవానలం చిగురించింది. లజ్జతో

కుంగిపోయాను. ఆ మహాపరాభవంలో వైతాళికుల హెచ్చరికలు, వందిమాగధులపాటలు నా హృదయకుహరంలో బ్రహ్మాండము పగిలినట్లు ప్రతిధ్వనించి, ఒళ్ళు తెలియని మూర్ఛలో మునిగిపోయినాను.

నాగచంద్రుడు చివుక్కున లేచి కూర్చున్నాడు.

“సార్వభౌముని సౌజన్యము నేనొక్కక్షణమాత్రం సందేహించాను. నువ్వంతఃపురంలోకి వెళ్ళినసంగతి మహారాజుకు తెలుసునా?”

“ఈపణ్యస్త్రీకి అంత విచారణచేసేయోగ్యత కలదా ప్రభూ! చిన్నమాంబాదేవి సరసల్లాపానందుడైన చక్రవర్తికి ఆ దేవిపైన యేదోకారణంచేత కొంచెం కోపంవచ్చిందనీ, ఆ నాటి నానాట్యం ఆయన హృదయంలో సందేహాన్ని వెన్నెలై చీకట్లు పారదోలిందనీ, సభనుంచే, ఆపట్టునే మహాప్రభువు చిన్నమాంబాదేవి అంతఃపురానికి పోయి క్షమాపణ వేడి ఆమెను అనునయించినాడనీ తరువాత నేను విన్నాను.”

“చెంగల్వరాయని దుశ్చేష్టితంసుమా దేవీ ఇది!”

“అయిదురోజులవెనక, తీవ్రజ్వరంలో ఉన్ననాకు స్ఫుటాస్ఫుటంగా మెలకువవచ్చింది. నృత్యంనాటి ఆసభలో రాజశిల్పి శిష్యులతోవచ్చిఉన్నాడట. ఒకశిష్యుడు- ఆనందరసైకజీవి,దివ్యసౌందర్యానందుడు—ఈ పాపిని ఈమెనాట్యాన్నిచూచి వెర్రిప్రేమలో మునిగిపోయినాడట—”

“మునిగిపోవటం అబ్బురమా దేవీ!”

“ఆ బాలిక ఆ జ్వరంతో కృశించి కృశించి అసువులను నాలో కలయించు” ఆమాట ముగించకుండానే నాగచంద్రుడు

ఆ శిలాబాలను, చెమర్చే కన్నులతో దరికి చేరదీసుకొని ఆమోము తనహృదయానికద్దుకొని, ఆమెతల కన్నీటితో తడిపినాడు.

తూర్పున కొండలప్రక్కనే ఎర్రనై నాగచంద్రుని సంతోషరాగములా చంద్రబింబము ఉదయించింది. తుంగభద్ర నీళ్ళు శిలాబాల హృదయములా కెంపుజీరలు సాగినవి. సర్వ ప్రపంచము జ్యోత్స్నానందంలో వివశత్వమొందింది.

ఆ శిలావేదికపైన నాగచంద్రుడు మెత్తనితల్పము అమర్చి ఆబాలికను అధివసింపచేసినాడు. ఆమె మోము ను తనివి తీరగా పరికిస్తాడు. ఆమె సౌందర్యరేఖల చేతులు హృదయానికద్దుకొని దూరాన్నుండి దగ్గరనుండి గమనిస్తాడు. ఆమె లావణ్యము పుడిసిళ్ళకన్నుల కద్దుకుంటాడు. ఆమె ఇంకనూ శిలాబాల కాదుగదా అన్న అనుమానము పీడని చూపులతో, ఎర్నతో కదుష్ణతను, కాంతులను పరిశీలిస్తాడు.

ఆమె చిరునవ్వుతో, సిగ్గుతో కొంచెంవంచినమోముతో వాల జాలరులైన కనురెప్పలచాటుననుండిన అతని. ఆనందము తనహృదయాన్ని నింపుకుంటూన్నది.

నాగచంద్రుడు ఆమెయెదుట మోకరించి, "నువ్వు నా న్నబాలవు. నాజీవితాధిష్ఠాన దేవతవు. నేను తుంగభద్రను, కృష్ణవు" అని ఆమె ఒడిలో వాలినాడు.

5

అతడా ఆనందతన్మయత్వంలో, **తమి** నిండిన హృదయముతో, **అరుణావిర్భావమును** గుర్తింపలేదు. మాల్యవత్పర్వత సాను**వులపైన** ఒక రెప్పపాటు తనరథము ఆపి కర్మసాక్షియైన సూర్యభగవానుడు ఆ నూత్న**దంపతుల**పైన తన అరుణ కిరణ కుంకుమాక్షంతలు చల్లినాడు. సుఖపారవశ్యముద్రితాలయిన కనుదమ్ములతో, చెదరిన ముంగురులతో, సడలిన వేణీభరంతో, తన హృదయతలముపైన కలువపూదండలా వాలియున్న శైలబాలలోని తీయని వన్నెను నాగచంద్రుడు అరమోడ్పుకనులతో ఆస్వాదిస్తున్నాడు. అలసాలసాలయిన వేబోక తెమ్మెరలు తుంగభద్రాతరంగ శీకరశైత్యాలతో ఆయితమైవచ్చి శైలబాలముంగురులను పాపటను చక్కనొత్తుతూ కనుదమ్మిరేకులను ఇంచుమించు విప్పసాగినవి. **నాగచంద్రుని** కంఠాన పెనవేసికొన్న బాహులత ఇంచుక సడలించి చటుక్కున కళ్ళుతెరచి తల ఇంచుక **ఎత్తి** ఆమె అతనిమోము తిలకించినది. ఆమెచూపులలో నునుసిగ్గులు చిరుకెరటాలై ఆనందకాంతుల మిలమిలలాడి, **అంతలో** ఆమె రెప్పలమాటున అదృశ్యములైనవి. **అర్థపూరితాలైన** చిరునవ్వులు ప్రసరిస్తూ అతడామెను **గట్టిగా** హృదయానికదుముకున్నాడు.

రూపవిలాస ముగ్ధలైన శిల్పాల ఆనందము రూపలయాన్ని కోరుతుందా! ఉత్కృష్టరూపాన్ని సృష్టించే ఆశయం

మాత్రం శిల్పుల తపస్సు కాదా? అల్పదోషమైనా ఎరుగని రూపోత్కృష్టాన్వేషణకు ఫలము ప్రాకృతజనులు కోరే దేహసంగమము మాత్రమేనా? రూపురేఖలు పొదిగించుకొనే విశాసము నులివెచ్చని దేహంచే బంధితమైనదా! ఏమి టీ విచిత్ర సంఘటనం!

"ప్రభూ! నా శంకితహృదయాన్ని ఆవరించిన తెరను తీయలేను. కాని, సంశయాలెరుగని ఆ తరుణశిల్పి సభలో నన్ను చూచిన మరుక్షణాన్నుండి ఉన్మత్తుడై పోయినాడట!"

"నువ్వు మూర్తీభవించిన సౌందర్య సర్వస్వానివి!"

"అప్రశతి లేని దివ్యసౌందర్యము స్వప్నమాత్రము ప్రభూ!"

"మనోరథప్రియమైన రూపానికి రేఖలు లేవు. మూర్తి లేదు. మూర్తించుకోగలిగిన ఉత్కృష్టరూపమే శిల్పికి ఆశయం. తీర్థాలు తిరిగిన ఈనాకు ఈ నాడు ప్రత్యక్షమైనావు."

"ఆనాడు కాదా ప్రభూ!" అంటూ కంఠాన భుజలతలు పెనవేసి కన్నులలోకి చూపుల చొనిపి హృదయాన్ని మేలుకొలుపుతున్న శైలబాలను కంపించిపోతున్న కరములతో ఎడంగా చాచిపట్టి దేహమనఃప్రాణాల్ని చూపులలోకి తెచ్చుకొని, ఒక్క నిమేషం ఒరసిచూస్తూ, సుఖస్వప్నంనుంచి లేవలేక నిద్రలేస్తున్నవానిలా "దేవీ! ఎన్నాళ్ళకు! ఎన్నాళ్ళకు!" అంటూ ఆనందమూర్ఛితుడైనాడు నాగచంద్రుడు.

తుంగభద్రాతరంగాలవంటి కరతలాలతో ప్రియుడి మేను నిమురుతూన్న శైలబాలను—ఒక్కనిట్టూర్పుపుచ్చి, "దేవీ, స్వప్నం కాదుకదా?" అంటూ హృదయానికి అదుముకుని

"దేవీ! మధురతరమైన మన కథనము నన్నింక చెప్పనీ" అని నాగచంద్రు డన్నాడు—

"నన్ను చూచిననాటనుంచీ నీస్వరూపాన్ని పరువాలు నింపుకొన్న నీలగ్రావంలో మూర్తింప నారంభించాను.

"ధన్యను!"

"నిజబ్బులో ఎప్పుడున్నా మీయింటికి వచ్చేవాడను. జీవవర్ణాలు వెలిగే వివిధపుష్పాలుసేకరించి, రసహృదయా లయిన ఫలములకాన్కలతో దినదినమూ మీమేడకు వస్తూ, నీ కవి అర్పించుకొన్నాను."

"ఫలములేకాదు, నీ ప్రణయమే ఔషధానికి అనుపానం చేశావు-"

"దేవీ, నేను సంకల్పించిన శిల్పమూర్తికి నా ప్రేమ రసంతో మెరుగులు దిద్దుకొన్నాను. ఎంత రసభావన ధార పోసినా, మూలానికి నా నిర్మించినప్రతిమ బింబమాత్రమే అయిపోయిందని సిగ్గుపడ్డాను. నీ నయనాంచలాలమెరుపులూ, నీ మందహాసాల శీతద్యుతులూ, ఆనాటి నీ నాట్యభంగిమలో సౌకుమార్యమూ, హృదయానవదిలించుకొని తెచ్చినాటంకంపు మొనతో ముంచి, నా శిలాబాలకుఅందిచ్చుకున్నాను. నాపూజా కల్పనం నీయెదుటనిలవడానికి నాకు ధైర్యంచాలిందికాదు."

"శిల్పిశేఖరా! నా పత్ని యేది? అని నేను దినదినం ప్రశ్నించేదాన్ని ప్రభూ!"

"తేరుకొంటున్న నీ ఆరోగ్యానికి భంగంకలిగించలేక."

"దినములుగడువుతూండే నేనొకనాడు పట్టుపట్టినాను చూస్తానని కాదు ప్రియా!"

"దేవీ! ఆ దారుణకథ మళ్ళా ఎందుకు స్మరిస్తావు?"

"ప్రభూ! ఉందు. నేను ఎవరు వాదించినా వినక, ఒక నాడు పల్లకీలో బయలుదేరాను. నువ్వు నరికివేసిన పెద్దపాదే నీ శిల్పమందిరంకూలగా బయలుదేరినది. ఆ శిల్పమందిరానికి ఆపరాని ఉద్వేగంతో, నిలుపలేని ఉత్కంఠతో పల్లకీ దిగివచ్చి నా ప్రతిబింబాన్ని చూచాను. నారూపంలో నాలో ఉండే లోపాల్ని సవరించుకొని దివ్యత్వంతాల్చిన సౌందర్యంముందు లజ్జించి నిశ్చేష్టనై చాపకట్టులా పడిపోయాను."

"దేవీ! నాశిల్పబాలకు నేను పోయలేని ప్రాణాన్ని నీ వప్పు డర్పించి నన్ను ధన్యుణ్ని, అధన్యుణ్నికూడా చేశావు"

"ప్రభూ! ఆవిగ్రహాన్ని చూచి నేను నీప్రేమగంభీరతనూ విశ్వరూపాన్నీ తెలుసుకొన్నాను. నాతుచ్ఛదేహాన్ని వదిలేసి, నాదివ్యరూపంలో చేరుకొని తరతరాలనుంచీ నీకోసం ఈమందిర శిథిలాల్లో ఈ నదీతీరాన తపస్సుచేశాను."

6

పవిత్రాలయిన మూడురాత్రిళ్ళు లిప్తలై జరిగినవి. దీర్ఘాలు అర్ధనిమీలితచకోరాలు, బెళుకులీను కురంగనయనాలైన ఆమె వెడదకన్నులు తనివితీరని చూపుల పూవుల పూజతో తన్ను నింపివేస్తున్నప్పుడు, సరసమై స్పష్టమై, సున్నితమై, దివ్యరేఖలు కలదై, నులువెచ్చనై, ఉదయారుణ

కాంతిలా మెరిసిపోతున్న ఆమె శరీరసౌందర్యము తన్ను సుడి గుండంలా, చంద్రకిరణంలా వికసించిన మల్లి కావనంలో సువాసనలులా చుట్టివేస్తున్నప్పుడు, ఆమె తనలో లీనమైపోతున్నప్పుడు, కోటిపాటల కుసుమాలలో మధువుల వాకలు ఆమె పెదవులు తనపెదవుల గాఢమైనతమిలో చుంబించేటప్పుడు నాగచంద్రుని దివ్యానందతన్మయత్వము, కోటి ఉద్యానాల సౌరభా లొక్క బిందువులో సమాహృతాలయినట్లయినది.

అది నాల్గవనాటిరాత్రి- సంపూర్ణ పూర్ణిమాజ్యోత్స్న తుంగభద్రాతోయాలపై పన్నీటి పరిమళాల తుంపురు చల్లుతున్నది.

ఆ ఉత్కృష్ట యువయుగ్మానందంలో లయమై లోకమంతా నిశ్శబ్దమైంది.

వారిరువురూ యుగాలనాడు ఏ మహాతారలలో ఉద్భవించి యాత్రచేస్తూ భూమి కవతరించిన కిరణద్వయమో!

"ఓ కళాధిష్ఠానదేవా, సుధాకరసార్వభౌమా! పూర్ణతతో తూగే సౌందర్యబాలకై కల్పాలలో తపస్సుచేసుకొన్నాను. ఆమెను సందర్శించుకున్నాను. పరిపూర్ణతను చేరే సౌందర్యమూర్తిగా సృష్టించుకొన్నాను. రూపరేఖా కాంతి సౌందర్య సంపూర్ణత్వాన కలిగే అద్భుతానందం ఒక క్షణికము మాత్రము ఈ సౌందర్యం, ఈ ఆనందం, ఈ దివ్యనిమేషమూ అనంతం చెయ్యవోయి ప్రభూ!" అని మహాయోగవంతమైన అభ్యర్థనము చేశాడు నాగచంద్రుడు!

ఒక చిరుమబ్బు చంద్రబింబాన్ని ఒకలిప్తమాత్రం కప్పినది. ఒక లిప్తమాత్రము గాఢాంధకార మయినది.

ఇంతలో దిక్కులు స్పష్టాలై మళ్ళీ చంద్రకాంతులతో తళతళలాడినవి.

శిల్పబాల యథాప్రకారం శిలావిగ్రహమై అనంత నాట్య మొనరిస్తున్నది. నాగచంద్రుడు మోకరించి దివ్యానంద భంగిమలో ప్రణయశిల్పి స్వరూపాన ఆమెఎదుట కాలశిలా విగ్రహమూర్తిలో ఘనీభూతుడైనాడు—

తుంగభద్ర ప్రవహించింది.